




RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | శనివారం 29 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :139 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



# యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదు

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

యుద్ధ రంగంలో డ్రోన్లు, క్షిపణుల పాత్ర ఎంత పెరుగుతున్నప్పటికీ, యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. సరిహద్దుల్లో శత్రువుకు ఇవి "ఉక్కు గోడ"లా నిలిచి, సైనికుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని కొనియాడారు. గురువారం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఉన్న 57 ఏండ్ల చరిత్ర కలిగిన వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్ (వీఎఫ్‌జే)లో రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల ఓవర్‌హాల్ కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. మన సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన బలగాల్లో ఒకటిగా ఉందని, టీ-72, టీ-90 యుద్ధ ట్యాంకులు గ్రౌండ్ వార్‌ఫేర్‌కు అత్యంత కీలకమని పేర్కొన్నారు.





### భారత్ - అమెరికా రక్షణ

## రంగంలో మరో ముందడుగు

భారత్ – అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ (ఫీమీ) ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్ (లూూా)పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

2




### సోనియా గాంధీ ఆత్మకథను

## మేము ప్రచురించడం లేదు: పెంగ్విన్ ఇండియా

సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'ను తాము ప్రచురించడం లేదని ప్రముఖ ప్రచురణ సంస్థ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా తాజాగా పేర్కొంది. పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు కాంగ్రెస్ నేత అంగీకరించలేదన్న వార్తల నేపథ్యంలో పెంగ్విన్ ఇండియా ఈ ప్రకటన విడుదల చేసింది. 'ఆ పుస్తకానికి మేము పబ్లిషర్ కాదు. పుస్తకంలో మార్పులకు సోనియా సిద్ధంగా లేకపోవడంతోనే మేము వెనక్కు తగ్గామన్న వార్తల్లో నిజం లేదు' అని కూడా పెంగ్విన్ ఇండియా స్పష్టం చేసింది. అయితే, ఈ పుస్తకాన్ని ప్రచురించేందుకు తాము ఉత్సుకతతోనే ఉన్నామని కూడా సంస్థ పేర్కొంది. రచయితలు పేర్కొన్న వివరాల వెనకున్న వాస్తవాలను పరిశీలించి సూచనలు చేయడం తమ బాధ్యతని పెంగ్విన్ ఇండియా పేర్కొనడం గమనార్హం.

2



### అసెంబ్లీ చరిత్రలో మొదటిసారి..

## సీఎం సీటు వదిలి మంత్రుల మధ్య కూర్చున్న సీఎం విజయ్..

తమిళనాడు అసెంబ్లీలో అత్యంత అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఎంతో కాలంగా వస్తున్న సంప్రదాయా నికి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వీడ్కోలు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం సీటును వదిలి మంత్రులో కలిసి కూర్చున్నారు. తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కోసం ఓ విశాలమైన, ప్రత్యేక సీటు కేటాయించారు.

# 2036 ఒలింపిక్స్‌పై ఫోకస్..

## భారత్‌ను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే మోడీ సర్కార్ లక్ష్యం: అమిత్ షా



# రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..



తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే.

వార్త 2లో



# ఆ ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై మంత్రి దామోదర్ సీరియస్

**జహీరాబాద్,**

జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిపై విచారణకు మంత్రి ఆదేశించారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. ఈ మేరకు జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత, డ్యూటీ డాక్టర్ గైర్హాజరు, ప్రైవేట్ డాక్టర్‌తో చికిత్సపై మీడియాలో వచ్చిన కథనాలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తుతో మంత్రి దామోదర్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ హుకుం జారీ చేశారు.

## 2036 ఒలింపిక్స్‌పై ఫోకస్..

భారత్‌ను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే

మోడీ సర్కార్ లక్ష్యం: అమిత్ షా



న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

భారత్‌ను ప్రపంచ క్రీడల రాజధానిగా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అహ్మదాబాద్ వేదికగా అంతర్జాతీయ క్రీడోత్సవాల ఏర్పాట్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష్ సంఘవి పాల్గొన్న ఈ మీటింగ్‌లో 2030 కామన్‌వెల్త్ గేమ్స్ ఏర్పాట్లతో పాటు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య బిడ్‌పై సుదీర్ఘంగా చర్చించారు. కార్యనిర్వాహకప్రభుత్వ సేవలను తెలుసుకోవడంగతంలో 2010లో ఢిల్లీ వేదికగా చివరిసారిగా కామన్‌వెల్త్ గేమ్స్ జరిగాయి. సరిగ్గా 20 ఏళ్ల విరామం తర్వాత 2030లో ఈ మెగా ఈవెంట్ మళ్లీ ఇండియాకు, అదీ అహ్మదాబాద్ నగరానికి రాబోతోంది. కామన్‌వెల్త్ గేమ్స్ ప్రారంభమై వందేళ్లు పూర్తవుతున్న శుభసందర్భంలో జరిగే ఈ వందో ఎడిషన్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వడం విశేషం. ఈ ఈవెంట్‌కు సంబంధించిన భద్రత, రవాణా బాధ్యతలను కేంద్ర హోంశాఖ దగ్గరుండి పర్యవేక్షించనుంది.

**2036 ఒలింపిక్స్ బిడ్.. అసలు నిర్ణయం ఎప్పుడంటే:**

వరల్డ్ బిగ్గెస్ట్ స్పోర్ట్స్ ఈవెంట్ అయిన 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం అహ్మదాబాద్ గట్టిగా పోటీ పడుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (×ూజ)తో కంటిన్యూయస్ డయలాగ్ దశలో ఉన్నామని, దీనిపై తుది నిర్ణయం 2029 నాటికి వెలువడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష్ సంఘవి ఐఓసీ ప్రతినిధులతో నిరంతరం చర్చలు జరుపుతున్నారు.

**2029లోనే బిగ్ ట్రైలర్.. వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్:**

కామన్‌వెల్త్, ఒలింపిక్స్ క్రీడల కంటే ముందే అహ్మదాబాద్ నగరం 2029లో వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. దాదాపు 70 దేశాల నుంచి 10,000 మందికి పైగా అథ్లెట్లు పాల్గొనే ఈ టోర్నీ, అహ్మదాబాద్ వేదికగా జరగనున్న తొలి అంతర్జాతీయ మల్టీ-స్పోర్ట్ ఈవెంట్ కానుంది. ఈ ఈవెంట్స్ ద్వారా నిర్మించే స్టేడియంలు, ఇతర మౌలిక వసతులు 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

# యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదు

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

జబల్పూర్ (మధ్యప్రదేశ్): న్యూస్‌వార్ ప్రతినిధి

యుద్ధ రంగంలో డ్రోన్లు, క్షిపణుల పాత్ర ఎంత పెరుగుతున్నప్పటికీ, యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. సరిహద్దుల్లో శత్రువుకు ఇవి "ఉక్కు గోడ"లా నిలిచి, సైనికుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని కొనియాడారు. గురువారం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఉన్న 57 ఏండ్ల చరిత్ర కలిగిన వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్ (వీఎఫ్ జే)లో రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల ఓవర్‌హాల్ కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. మన సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన బలగాల్లో ఒకటిగా ఉందని, టీ-72, టీ-90 యుద్ధ ట్యాంకులు గ్రౌండ్ వార్‌ఫేర్‌కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ నూతన కేంద్రం ద్వారా ఏటా 80 టీ-72, టీ-90 ట్యాంకులను ఓవర్‌హాల్ చేయనున్నట్లు తెలిపారు. భారత సైన్యానికి ఏటా సుమారు 230 ట్యాంకుల పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

భారత్ - అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ (ఖీమీూ) ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్ (ూూూ)పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ ఫర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక 'ఫైర్ అండ్ ఫర్గెట్' టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..

రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య

రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ

రేవంత్ తో పాటు ఆయన అల్లుడు, మనవడికి రాఖీ కట్టిన సురేఖ

రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు రేవంత్ కు ఉంటాయని వ్యాఖ్య



. హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి సురేఖపై వేటు పడుతుందనే ప్రచారం జరుగుతున్న తరుణంలో, రాఖీ పండుగను పురస్కరించుకుని ఆమె నేరుగా సీఎం నివాసానికి వెళ్లడం విశేషం. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కొండా సురేఖ ఎంతో ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన పండుగ రోజున ఎలాంటి రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినని, రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు, అండదండలు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే శక్తిని, ఆయురారోగ్యాలను ఆయనకు ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నట్లు సురేఖ తెలిపారు.



## సోనియా గాంధీ ఆత్మకథను మేము ప్రచురించడం లేదు: పెంగ్విన్ ఇండియా

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'ను తాము ప్రచురించడం లేదని ప్రముఖ ప్రచురణ సంస్థ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా తాజాగా పేర్కొంది. పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు కాంగ్రెస్ నేత అంగీకరించలేదన్న వార్తల నేపథ్యంలో పెంగ్విన్ ఇండియా ఈ ప్రకటన విడుదల చేసింది. 'ఆ పుస్తకానికి మేము పబ్లిషర్ కాదు. పుస్తకంలో మార్పులకు సోనియా సిద్ధంగా లేకపోవడంతోనే మేము వెనక్కు తగ్గామన్న వార్తల్లో నిజం లేదు' అని కూడా పెంగ్విన్ ఇండియా స్పష్టం చేసింది. అయితే, ఈ పుస్తకాన్ని ప్రచురించేందుకు తాము ఉత్సుకతతోనే ఉన్నామని కూడా సంస్థ పేర్కొంది. రచయితలు పేర్కొన్న వివరాల వెనకున్న వాస్తవాలను పరిశీలించి సూచనలు చేయడం తమ బాధ్యతని పెంగ్విన్ ఇండియా పేర్కొనడం గమనార్హం. ఇలాంటి సూచనలు, పరిశీలనలు తమ ప్రచురణ ప్రక్రియలో సర్వసాధారణమని కూడా సంస్థ తెలిపింది. చర్చల సందర్భంగా తాము పుస్తక ప్రచురణపై ఆసక్తితోనే ఉన్నట్టు కూడా చెప్పింది. రచయితలతో జరిపిన చర్చలను గోప్యంగా ఉంచుతామని, ఈ విషయంలో అంతకుమించి చెప్పేందుకు ఏమీ లేదని పెంగ్విన్ ఇండియా తేల్చి చెప్పింది.

## అసెంబ్లీ చరిత్రలో మొదటిసారి.. సీఎం సీటు వదిలి మంత్రుల మధ్య కూర్చున్న సీఎం విజయ్..

ఇంటర్‌నెట్ డెస్క్:

తమిళనాడు అసెంబ్లీలో అత్యంత అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఎంతో కాలంగా వస్తున్న సంప్రదాయానికి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వీడ్కోలు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం సీటును వదిలి మంత్రులతో కలిసి కూర్చున్నారు. తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కోసం ఓ విశాలమైన, ప్రత్యేక సీటు కేటాయించారు. ఆ సీటు స్పీకర్‌కు చాలా దగ్గరగా ఉంటుంది. సీఎం సీటు పక్కన.. ముందు వరుసలో మంత్రుల కోసం విశాలమైన సీట్లు కేటాయించారు. సీనియారిటీ ఉన్న మంత్రులు మొదటి వరుసలోని సీట్లలో కూర్చుంటారు. బుధవారం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్ తన సీటును వదిలి పక్కకు వచ్చేశారు. మంత్రులు కేఏ సెంగోట్టియాన్, అధవ్ అర్జున మధ్యలోకి వెళ్లి కూర్చున్నారు. ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా మంత్రులకు కేటాయించిన సీట్లలో కూర్చోలేదని తెలుస్తోంది. సాధారణంగా తమిళనాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రులు తోటి మంత్రులతో మాట్లాడటానికి తమ సీట్లు మారుతుంటారు. సంభాషణ పూర్తయిన తర్వాత తమ స్థానంలోకి వచ్చి కూర్చుంటారు. కానీ, ఓ ముఖ్యమంత్రి తన అధికారిక సీటును వదిలి మంత్రులతో కూర్చోవటం ఇదే మొదటిసారి.

## వెలిగొండ నిర్వాసితులకు గుడ్‌న్యూస్..

### కటాఫ్ డేట్ దాటినా యువతకు రూ.2 లక్షల సాయం

మార్కాపురం,

వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కూటమి ప్రజా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. కటాఫ్ డేట్ ముగిసినా అర్హులైన 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్థిక సాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రూ.169 కోట్లను ఆర్థిక సాయంగా అందించనున్నారు. గెజిట్ సహా, సోషియో ఎకనామిక్ సర్వేలో నమోదు కాని, అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అవార్డు పాస్ కాని యువతకు కూడా ఆర్థిక సాయం అందేలా చూడాలని సూచనలు చేశారు. ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టుల వద్ద భూములు, ఆస్తులు కోల్పోయిన వారందరికీ సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో మొత్తం 1800 గ్రీవెన్సులు, పిటిషన్లను పరిశీలించి వారికి న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2019 కటాఫ్ డేట్ నుంచి 2026 వరకూ 18 ఏళ్లు నిండిన యువతకు కూడా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. నిర్వాసితులకు చెల్లించిన పరిహారానికి అదనంగా రూ.169 కోట్ల సాయంగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవార్డులో లేని నిర్వాసితుల్ని గుర్తించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 7027 మంది నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీని సర్కార్ అందించిన విషయం తెలిసిందే. 2019 కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్ల నిండిన వారికి ఆర్థిక సాయం అందించేలా సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో వ్యవహరించారు. నిర్వాసితులకు నెల రోజులకు సరిపడా రేషన్ కిట్‌ను కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం: మంత్రి నిమ్మల**

ఏ ప్రాజెక్టులోనూ ఇవ్వనంత భరోసా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాలని సీఎం ఆదేశించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మార్కాపురం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అర్హుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి 1800 గ్రీవెన్సులు వచ్చాయని, వాటిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. నేటి నుంచే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థికసాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వటంతో పాటు చివరి నిర్వాసితుడికి న్యాయం



చేసేంత వరకూ ప్రక్రియ కొనసాగిస్తామని అన్నారు. నిర్వాసితులకు ఎక్కడా అన్యాయం జరిగిందన్న మాట లేకుండా చూస్తామని మంత్రి వెల్లడించారు. నిర్వాసిత కాలనీల్లోనూ మౌలిక సదుపాయాలను పూర్తి చేసి వారికి న్యాయం చేస్తామన్నారు. గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే డ్రామాలు ఆడారని విమర్శించారు. సూపర్ ఎల్ నినో పరిస్థితుల్లోనూ సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టి డెల్టాలో పంటలకు నీరిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక

సంపాదకీయం...

## సరిహద్దు స్థిరత్వమే తక్షణ ప్రాధాన్యత

**సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సు భారత్, చైనా దేశాలకు అత్యంత కీలకం కానున్నది. ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే ఆయన భారత్ పర్యటన అధికారికంగా ఇంకా ఖరారు కాలేదు. ప్రస్తుతం భారత్ చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొంతవరకు మెరుగుపడుతున్న తరుణంలో ఈ సదస్సు జరగడం ప్రత్యేక విశేషంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో భారత్ చైనా ప్రతినిధుల మధ్య బీజింగ్‌లో మంగళవారం (25.8.26) 25వ రౌండ్ సరిహద్దు చర్చలు జరిగాయి. భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చర్చల్లో పాల్గొన్నారు. సరిహద్దు స్థిరత్వమే తక్షణ ప్రాధాన్యతగా ఈ చర్చలు సాగాయి. వివాదాస్పద సరిహద్దులోని కొన్ని ప్రాంతాలను విభజించి, సరిహద్దు రేఖను ఖరారు చేసే అంశంపై చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లడం, సరిహద్దు నిర్వహణ, నియంత్రణను బలోపేతం చేయడం, సంబంధిత వ్యవస్థలను మెరుగుపర్చడం తదితర అంశాలు చర్చల్లో చోటు చేసుకున్నాయి. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఎసి)లో ఏయే ప్రాంతాలను భవిష్యత్తులో సరిహద్దు విభజన కోసం పరిశీలిస్తున్నారనే విషయాన్ని భారత్, చైనా దేశాలు వెల్లడించలేదు. గత ఏడాది జరిగిన ప్రత్యేక ప్రతినిధుల చర్చల్లో, వాస్తవాధీన నియంత్రణ రేఖ వెంబడి ఉన్న కొన్ని ప్రాంతా ల్లో సరిహద్దు సమస్యకు తుది పరిష్కారం వెంటనే సాధించడం కంటే గతంలో అంగీకరించిన ప్రతిపాదనలను ఆచరణలోకి తీసుకు రావడంపై దృష్టిపెట్టాలని చర్చించారు. నియంత్రణ రేఖ వద్ద అపార్థాలు, తప్పుడు అంచనాలు, సైనిక సంఘర్షణలకు అవకాశం ఇవ్వకూడదని ప్రస్తావించారు.**

సరిహద్దు విభజనకు సంబంధించిన ప్రారంభ దశ పరిష్కారాలను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన నిపుణుల బృందాన్ని క్రియాశీలం చేయాలని నిర్ణయించారు. 2024 అక్టోబర్‌లో భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణీకరణ స్థితికి దారి చూపాయన్న అభిప్రాయం కనిపిస్తోంది. అయితే రెండు దేశాల మధ్య నెలకొన్న మౌలిక విభేదాలు మాత్రం తొలగిపోలేదు. బ్రిక్స్ సదస్సు వేదిక ద్వారా సమన్వయం సాధించి సరిహద్దును ప్రశాంతంగా ఉంచడానికి ప్రయత్నించాలని యోచిస్తున్నారు. 2020 తరువాత చైనాతో దెబ్బతిన్న వాణిజ్యం, పెట్టుబడులు, వీసాలు, ప్రజల మధ్య సంబంధాలను క్రమంగా సాధారణ స్థితికి తీసుకురావాలని భారత్ కోరుకుంటోంది. చైనాకు భారత్ పెద్ద మార్కెట్ మాత్రమే కాదు, ఆసియాలో కీలకమైన వ్యూహాత్మక శక్తి. కాబట్టి సరిహద్దు సమస్యను పెద్ద సంక్షోభంలా చూడకుండా నియంత్రించాలని, తిరిగి వాణిజ్యం, పెట్టుబడులు పెంచుకునేందుకు అనుకూల వాతావరణాన్ని ఏర్పచ్చుకోవాలని చైనా ఆకాంక్షిస్తోంది. పశ్చిమ దేశాల ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ వేదికను బలోపేతం చేయాలన్న ఆలోచన చైనా, భారత్ ఇతర సభ్యదేశాల్లో కూడా ఉంది. గ్లోబల్ సౌత్ దేశాలతో ఆర్థిక, రాజకీయ సహకారాన్ని పెంచుకోవాలని చైనా చూస్తోంది. ముఖ్యంగా డాలర్‌పై ఆధారపడడం తగ్గించే చెల్లింపు వ్యవస్థలు వంటి అంశాలకే ప్రాధాన్యం ఇవ్వాలని చైనా అభిప్రాయ పడుతోంది. ఇక చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సెప్టెంబర్ 12న ఢిల్లీలో బ్రిక్స్ సదస్సుకు హాజరైతే ఏడేళ్ల తరువాత భారత్‌లో ఆయన చేసిన తొలి పర్యటన అవుతుంది. బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరు కావడం భారత దేశానికి ఆర్థికంగా, దౌత్యపరంగా, భద్రతా పరంగా చాలా ముఖ్యమైన పరిణామం అవుతుంది. 2020 గల్వాన్ సంఘర్షణల తరువాత భారత్ చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష సమావేశం జరిగితే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చాలా వరకు తగ్గే వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. చైనాతో సరిహద్దులో నిరంతరం భారీ స్థాయిలో సైనిక దళాల మోహరింపు కొనసాగించడం భారత్‌కు అత్యధిక వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారంగా కొనసాగుతోంది. జిన్‌పింగ్‌తో భేటీ వల్ల సరిహద్దు, వాణిజ్యం, పెట్టుబడులు తదితర ద్వైపాక్షిక అంశాలపై పురోగతి కనిపించే అవకాశం ఉంటుంది. ఆయనతోపాటు దాదాపు 400 మంది సభ్యుల ప్రతినిధి బృందం కూడా రావచ్చని రాయిటర్స్ వర్గాలు తెలిపాయి. ఈ బృందంలో వాణిజ్య దిగ్గజాలు ఉంటారని వారితో భారత్ చర్చలు జరిపి వాణిజ్య సంబంధాలను మరింత మెరుగుపర్చుకోడానికి వీలవుతుందని భావిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఇవి సప్లయి చైన్లు, సోలార్ ఎక్విప్‌మెంట్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, తదితర రంగాలు విస్తరించడానికి దోహదపడుతుందని చెబుతున్నారు. 2020 గల్వాన్ సంఘర్షణల తరువాత భారత్ చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. మోడీ జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సులో ప్రత్యక్ష భేటీ జరిగే అవకాశం ఉన్నందున సరిహద్దు సమస్యను పూర్తిగా పరిష్కరించలేకపోయినా, సైనిక సంఘర్షణలు కొంతవరకు తగ్గుతాయని భావిస్తున్నారు. జిన్‌పింగ్ పర్యటనతో భారత్ సమస్యలన్నీ



పరిష్కారమవుతాయని అనుకోరాదు, సరిహద్దు వివాదం ఎలా ఉన్నా హిందూ మహాసముద్రంలో చైనా కార్యకలాపాలపై భారత్ ఆందోళన చెందుతోంది. పాకిస్థాన్‌తో చైనా వ్యూహాత్మక సంబంధం ఎలాగూ ఉంది. అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అభ్యంతరాలు కొనసాగుతున్నాయి. బ్రిక్స్ అనుకున్న లక్షాలను సాధించేలా ప్రతినిధులతో చర్చలు సజావుగా సాగితే భారత్ బ్రిక్స్ వంటి సదస్సులను విజయవంతంగా నడిపించగలదన్న దౌత్య సందేశం ప్రపంచ దేశాలకు అందుతుంది.

### చైనా నిర్మిస్తున్న డ్యామ్‌తో భారత్‌కు ముప్పే

### బ్రహ్మపుత్రపై చైనా డ్యామ్ ప్రకృతి విలయానికి నాంది

### ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు

న్యూఢిల్లీ,



నేపాల్ విలయం తరవాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహనా ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది. అయితే, ఈ నిర్మాణ ప్రాంతమే ఇప్పుడు భారత్‌కు సమస్యగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆ మధ్య చైనా జియలాజికల్ సర్వే పర్యవేక్షణలో ఓ అధ్యయనం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం అడుగు భాగంలోనే 'పైజెన్ ఫాల్ట్' (పగులు) ఉందని, ఇది అక్కడున్న రాళ్లను చీల్చుతున్నట్లుగా అందులో గుర్తించారు. ఈ బీటలు జల విద్యుత్ ప్రాజెక్టు సమీపంలో నిర్మించే డ్యామ్‌లు, రోడ్లు, వంతెనలు, సొరంగాల వంటి మౌలిక సదుపాయాలను గణనీయంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల భూకంపాలు సంభవిస్తే ఇక్కడ పరిస్థితిని అంచనా వేయడం కూడా కష్టమేనని నిపుణులు పేర్కొంటున్నారు. బ్రహ్మపుత్ర నదిపై భారత్‌లో కోట్లాది మంది ప్రజల జీవనం ఆధారపడి ఉంది. అస్సాం, అరుణాచల్ రాష్ట్రాల ప్రజలకు ఈ నదే ప్రాణాధారం. మామూలుగానే ఏటా బ్రహ్మపుత్రలో వరదల కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడు చైనా ఈ డ్యామ్‌ను నిర్మించిన తర్వాత.. ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తి మెగా డ్యామ్ నుంచి ఒక్క పెట్టున అపార జలరాశిని విడుదలచేస్తే అది మన ఈశాన్య రాష్ట్రాల్లో విలయం సృష్టించే ప్రమాదం ఉంది. మరోవైపు, డ్యామ్ నిర్మాణం వల్ల బ్రహ్మపుత్రలో ప్రవాహం తగ్గిపోయినా పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయి. చైనా దిగువకు నీటికి విడుదల చేయకపోయినా.. నదిలో నీటి లభ్యత తగ్గితే సాగునీటికీ, తాగునీటికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే బీజింగ్ మెగా డ్యామ్ సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ కూడా 11వేల మెగావాట్ల సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదిలో నిర్మించతలపెట్టిన ఈ డ్యామ్.. ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు సాయపడుతుంది. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

### ఏడుగురు మృతి...కొందరికి తీవ్ర గాయాలు

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రులు

### తోణ సహాయక చర్యలకు అధికారులకు ఆదేశాలు

పల్నాడు,

పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు. కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని లోకేశ్ పేర్కొన్నారు. చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంరతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా అదనపు ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు వేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం సహా అన్ని కోణాల్లో విచారణ చేయాలన్నారు.

## మత్స్యకారులు అందరూ సురక్షితం

అమరావతి,

కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ కోల్పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా బయటపడ్డారు. అల్లవరం మండలం నుండి చేపల వేటుకు వెళ్లిన బోటులోని సిబ్బంది అందరూ పశ్చిమ బెంగాల్ లో సురక్షితంగా ఉన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారందరినీ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. పడవతో పాటు ఆచూకీ కోల్పోయిన ఏడుగురిలో అంతా సురక్షితంగా ఉండడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరం శ్రమించిన గాలింపు బృందాలకు, అధికార యంత్రాంగానికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులతో సముద్రంలోకి వెళ్లిన బోటు సాకేంతిక లోపంతో పనిచేయక, గాలులకు వేరే ప్రాంతానికి కొట్టుకుపోయింది. నిర్ణీత గడువు దాటినా తిరిగి రాలేదనే విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు... దీన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. స్వయంగా మంత్రులను పంపి గాలింపును పర్యవేక్షించారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ఏమాత్రం ఆలస్యం చేయకుండా అన్ని మార్గాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఏ మాత్రం నిరాశ చెందకుండా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. కోనసీమ తీరం నుంచి పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండొచ్చనే అంచనాతో పశ్చిమ బెంగాల్ కోస్ట్ గార్డ్ విభాగాలను, అక్కడ స్థానికంగా ఉన్న శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులను అప్రమత్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ విభాగాల సహకారాన్ని కూడా తీసుకున్నారు. అన్ని ప్రయత్నాలు ఫలించి శంకర్‌పూర్ సమీపంలో బోటును, అందులోని ఏడుగురు మత్స్యకారులను రక్షించగలిగారు. అలాగే మత్స్యకారుల ఆచూకీ లభ్యమైన వెంటనే ఆ వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులను స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సిఎం ఆదేశించారు.

## నేపాల్ వరదల్లో ఏపీ యాత్రీకుల వివరాలు సేకరిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం.

### తెలుగు వారి క్షేమ సమాచారాన్ని సేకరిస్తోన్న ఆర్టీజీఎస్.

అమరావతి, మానస సరోవర యాత్రకు వెళ్లి చిక్కుకున్న వారిలో తెలుగు వారు... ప్రత్యేకించి ఏపీ వాసులు ఎవరైనా ఉన్నారని అధికారులు ఆరా తీస్తున్నారు. మానస సరోవర యాత్రను నిర్వహించే వివిధ టూరిస్ట్ సంస్థలు, ఏజెన్సీలతో మాట్లాడుతున్న అధికారులు, తిరుపతికి చెందిన 28 మందితో కూడిన యాత్రీకుల బృందం ఖాట్మాండులో ఉన్నట్టు గుర్తించారు.
ఖాట్మాండులోని యెల్లకొండ వద్ద ఒక హోటల్ లో తిరుపతి యాత్రీకుల బృందం బస చేసారు.
యాత్రీకుల క్షేమ సమాచారాన్ని తెలుసుకున్న ఆర్టీజీఎస్ అధికారులు,
ఎలాంటి సహాయం అవసరమైన తక్షణం తమను సంప్రదించాలని యాత్రీకులకు సూచనలు చేసారు. తామందరం క్షేమంగానే ఉన్నామని... తమను సంప్రదించినందుకు ధన్యవాదాలు తెలిపిన యాత్రీకులకు,మళ్లీ ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉందనే హెచ్చరికలు ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు.

4
నల్లగొండ
శనివారం,
29 ఆగస్టు 2026

న్యూస్ వార్
వార్తా పత్రిక

## అన్నాచెల్లెళ్ల అపూర్వ అనుబంధానికి అద్దం పట్టిన రాఖీ పండుగ వేడుకలు..



ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహణ.. అన్నల చేతులకు రాఖీలు కట్టి ప్రేమాభిమానాలు చాటుకున్న చెల్లెల్లు.. అన్నాచెల్లెళ్ల మధ్య విడదీయరాని అనుబంధానికి, ఆప్యాయతలకు, ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను జగిత్యాల పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట ఆనందం వెల్లివిరిసింది. చెల్లెల్లు తమ అన్నల చేతులకు రంగురంగుల రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అన్నలు తమ చెల్లెళ్లకు బహుమతులు అందజేసి, జీవితాంతం వారికి అండగా నిలుస్తామని ప్రేమతో భరోసా ఇచ్చారు. అనంతరం ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు ఆప్యాయతలు, ఆనందోత్సాహాల నడుమ కొనసాగాయి. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. రాఖీ పండుగ సందర్భంగా జగిత్యాల అంతటా పండుగ వాతావరణం నెలకొంది.అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న మధురమైన బంధాన్ని మరింత బలపరిచే ఈ పండుగ అందరి హృదయాలను హత్తుకుంది. పరస్పర ప్రేమాభిమానాలు, అనురాగాలు జగిత్యాల లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## రాజకీయ ఊహాగానాలకు చెక్: సీఎం రేవంత్‌కు బంగారు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ

రాష్ట్ర రాజకీయాల్లో గత కొద్ది రోజులుగా సాగుతున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ రాఖీ కట్టడం కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రులు సీతక్క, కొండా సురేఖ పాల్గొని ముఖ్యమంత్రి నుదుట తిలకం దిద్ది రాఖీలు కట్టారు. అనంతరం ముగ్గురూ పరస్పరం స్వీట్లు తినిపించుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోగా, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు మంత్రులకు సోదరుడి హోదాలో ఆశీస్సులు అందించారు.పరకాల నియోజకవర్గ వివాదం, ఏఐసీసీకి పీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక సమర్పించడం, మంత్రి పదవిపై రకరకాల ప్రచారాలు సాగుతున్న తరుణంలో ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కలయికతో సీఎం నివాసంలో సందడి వాతావరణం నెలకొంది.తాను ఏటా రేవంత్ రెడ్డికి రాఖీ కడుతున్నానని, అదే ఆనవాయితీగా ఈసారి కూడా ఆయన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు రాఖీని కట్టానని మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంత్రి సీతక్కతో కలిసి సీఎం నివాసానికి వెళ్లానని, ముఖ్యమంత్రితో పాటు ఆయన అల్లుడు, మనవడికి కూడా రాఖీలు కట్టినట్లు ఆమె పేర్కొన్నారు.రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి, కమిషన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, బ్రహ్మకుమారీలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు రాఖీలు కట్టారు. వీరితో పాటు మలక్‌పేటలోని ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు కూడా సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## మియోషి మేయర్‌తో మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ

### నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ వ్యవసాయ రంగాల్లో భాగస్వామ్యానికి ప్రతిపాదన

తెలంగాణ--జపాన్ మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర భారీ పరిశ్రమలు, శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జపాన్‌లోని మియోషి నగర మేయర్ ఫుకుయోకా సతోషితో సమావేశమైంది.హైదరాబాద్--మియోషి నగరాల మధ్య రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలను నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్య, సాంకేతిక పరిజ్ఞానం, స్మార్ట్ వ్యవసాయం, యువత మార్పిడి, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల దిశగా విస్తరించాలని మంత్రి ఈ సందర్భంగా ప్రతిపాదించారు.తెలంగాణ యువతను అంతర్జాతీయ స్థాయి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు , ఐటీఐల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తోందని మంత్రి వివరించారు. మియోషిలోని సాంకేతిక విద్యా సంస్థలతో తెలంగాణ సంస్థలను అనుసంధానించాలని, విద్యార్థులు--శిక్షకుల పరస్పర పర్యటనలు, జపాన్ తయారీ విధానాలు, పరిశ్రమ ఆధారిత ఉమ్మడి శిక్షణలను చేపట్టాలని కోరారు. జపాన్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలతో పాటు జపనీస్ భాష, పని సంస్కృతిపై అవగాహన కల్పించడంలో 'టామ్‌కామ్' ద్వారా పారదర్శక నియామక మార్గాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.స్మార్ట్ వ్యవసాయ రంగంలోనూ సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న తెలంగాణలో జపాన్ యాంత్రీకరణ, సుస్థిర సాగు పద్ధతుల సాంకేతికతను జోడించాలని సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026'కు హాజరుకావాల్సిందిగా మియోషి మేయర్ ఫుకుయోకా సతోషితో పాటు నగర ప్రతినిధి బృందాన్ని మంత్రి ఆహ్వానించారు. ఈ భేటీలో మియోషి డిప్యూటీ మేయర్లు సైమి తకేషి, యమజాకి తేరు, పారిశ్రామిక ప్రోత్సాహక డైరెక్టర్ కొడమా తకాషి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

### సెప్టెంబర్ 1 నుంచి 'మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి' దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రతిష్టాత్మక 'మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద 2026 ఆగస్టు/సెప్టెంబర్ ఫాల్ సెషన్‌కు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుండగా, వారిలో 250 మంది బీసీ, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ), పీహెచ్‌డీ కోర్సులు చదవాలనుకునే వారు సెప్టెంబర్ 1, 2026 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని బీసీ సంక్షేమ శాఖ స్పష్టం చేసింది.

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. పేదలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.హైదరాబాద్ నగర పేదల కోసం లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, పైలట్ ప్రాజెక్టు కింద తొలి విడతలో నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో చోట 480 ఇళ్లకు టెండర్లు ఖరారయ్యాయని, త్వరలోనే మరో నాలుగు నియోజకవర్గాలకు విస్తరిస్తామని వెల్లడించారు.ఇందిరమ్మ టవర్స్‌లో నిర్మించే ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని, భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని మంత్రి వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేదలకు రూపాయి ఖర్చు లేకుండా అందిస్తూ, కుటుంబంలోని మహిళ పేరిటే రిజిస్ట్రేషన్ చేయిస్తామని, ఆ రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా నివాస ప్రాంతాలకు దూరంగా కాకుండా, లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లోనే ఇళ్లను నిర్మించి ఇవ్వడం ద్వారా వారి ఉపాధికి, పిల్లల చదువులకు ఆటంకం కలగకుండా చూస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు వచ్చిన తర్వాత అధికారులు క్షేత్రస్థాయిలో అర్హతలను పరిశీలించాకే తుది కేటాయింపులు జరుగుతాయని, మొదటి విడతలో ఇళ్లు రాని అర్హులు నిరాశ చెందకుండా తదుపరి విడతల్లో వారికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఏడాది కాలంలోనే నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, లక్కీ డ్రా ద్వారా పూర్తి పారదర్శకంగా ఎంపిక చేపట్టడం అభినందనీయ మన్నారు. హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 480 ఇళ్లకు 1,881 దరఖాస్తులు రాగా, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం లక్కీ డ్రా నిర్వహించామని తెలిపారు. మిగిలిన అర్హుల జాబితాను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచి భవిష్యత్ కేటాయింపుల్లో పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్, గృహ నిర్మాణ శాఖ పీడీ చంప్లా నాయక్, ఇతర అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 'ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్': క్రీడలను జీవనశైలిగా మార్చు కోవాలని:శ్రావ్య శివాని




జాతీయ క్రీడా దినోత్సవం--2026ను పురస్కరించుకుని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' రంగారెడ్డి విభాగం ఆధ్వర్యంలో ఎల్‌బీ నగర్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఖేలో ఇండియా డైలాగ్ -- ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందించిన వర్చువల్ సందేశాన్ని వీక్షించారు.క్షేత్రస్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, దేశంలో పటిష్టమైన క్రీడా వ్యవస్థను నిర్మించడం మరియు యువత నిత్య జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రధాని తన సందేశంలో ప్రత్యేకంగా ఉద్ఘాటించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, యువశక్తిని సానుకూల దిశలో నడిపించి 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భాగస్వాములను చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని సభలో వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీతూ సచ్‌దేవా, ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మై భారత్ అధికారి యాదగిరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రముఖ జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి శ్రావ్య శివాని చిలకలపూడి మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధన అత్యంత ఆవశ్యకమని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సుధాకర్ సమన్వయం చేశారు.యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని సామాజిక సేవ, నాయకత్వ శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, 'వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027'లో ఉత్సాహంగా పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ ద్యానేశ్వర్ బసుట్కర్ కోరారు. యువత క్రీడలు, ఫిట్‌నెస్‌ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

## రాజకీయ విభేదాల వేళ సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన కొండా సురేఖ

):



తెలంగాణ కాంగ్రెస్‌లో గత కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల కలయిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిఫార్సు చేసిన ఘటనలు పార్టీ వర్గాల్లో కలకలం రేపాయి. ఈ విభేదాల వార్తల నడుమ రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ నేరుగా సీఎం నివాసానికి వెళ్లారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన అల్లుడు, మనవడికి కూడా కొండా సురేఖ ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పవిత్రమైన పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయబోనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినేనని, సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రంలోని మహిళల అండ, ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే సంపూర్ణ శక్తిని, ఆయురారోగ్యాలను సీఎంకు ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.కూతురి విమర్శలు, పార్టీ క్రమశిక్షణా కమిటీ నోటీసుల తదనంతర పరిణామాల మధ్య మంత్రి కొండా సురేఖ స్వయంగా సీఎం నివాసానికి వెళ్లి రాఖీ కట్టడం, సానుకూల వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా సరికొత్త సయోధ్యకు సంకేతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామంతో గత కొద్ది రోజులుగా సాగుతున్న వివాదాలకు తెరపడి నట్లయిందని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా 'ఇందిరమ్మ టవర్స్': మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే 'ఇందిరమ్మ టవర్స్' ఫ్లాట్ల కేటాయింపును అత్యంత పారదర్శకంగా చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.కులమతాలు, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా లక్కీడ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రతిరోజూ నాలుగు నియోజకవర్గాల చొప్పున మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని సుమారు 8 వేల ఫ్లాట్లకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, మీడియా సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని పేర్కొన్నారు.శుక్రవారం నాంపల్లి, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన లక్కీడ్రా కార్యక్రమాల్లో మంత్రి స్వయంగా పాల్గొని లబ్ధిదారులతోనే డ్రా తీయించారు.ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు గాను 600 మందిని లక్కీడ్రా ద్వారా ప్రాథమికంగా ఎంపిక చేస్తున్నామని, క్షేత్రస్థాయి పరిశీలనలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పిస్తామని మంత్రి వివరించారు. లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుందని, సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో 17 నుంచి 20 గజాల అవిభాజ్య భూమి వాటాతో లిఫ్ట్ సదుపాయం కలిగిన 10 అంతస్తుల వరకు ఆధునిక భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు.రిజిస్ట్రేషన్ పత్రాలను అత్యవసర సమయాల్లో బ్యాంకుల్లో కుదువబెట్టి రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని, పదేళ్ల తర్వాత ఇంటిని విక్రయించుకోవచ్చని చెప్పారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,